**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ. 21.11.2024 సమయం.19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రెండు రోజుల తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ చేరుకున్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గయానా అత్యున్నత జాతీయ పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఈరోజు ప్రదానం చేశారు.
3. రేపు కొత్త ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ **2022-2023** సంవత్సరాలకు గాను ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.
4. ప్రసారభారతి కొత్త ఓటిటి వేదికను ప్రారంభించామని ప్రసారభారతి ఛైర్మన్ నవనీత్ కుమార్ సైగల్ తెలిపారు.

## EVE PREZ HAREKRUSHNA MAHTAB

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్త ఢిల్లీలో ఉత్కళ కేశరి డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ **125**వ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముర్ము మాట్లాడుతూ హరేక్రుష్ణ మహతాబ్ దూరదృష్టి కలిగిన నాయకుడన్నారు. భౌతిక అభివృద్ధి ఎంత అవసరమో సాంస్కృతిక అవగాహన కూడా అంతే అవసరమని రాష్ట్రపతి అన్నారు. ఒడిషాలో కళ, సాహిత్యం, సంగీతాన్ని ప్రోత్సహించడంలో రచయిత అయిన హరేకృష్ణ అపారమైన సహకారం అందించారని రాష్ట్రపతి పేర్కొన్నారు. డాక్టర్ హరేక్రుష్ణ ఒడిశా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక ముఖ్యమైన అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేసుకున్నారు.

మహానదిపై బహుళ ప్రయోజన డ్యాం ప్రాజెక్టుల పథకాల నిర్మాణంలో మహతాబ్ ముఖ్యపాత్ర పోషించారన్నారు.

**RAJNATH MEETINGS**

కార్యాచరణ సమన్వయం, సమాచార భాగస్వామ్యం, పారిశ్రామిక ఆవిష్కరణల ఆధారంగా భారత్-అమెరికా రక్షణ భాగస్వామ్య పురోగతిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ శాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రశంసించారు. ఈరోజు లావోస్‌లోని వియంటియాన్‌లో జరిగిన 11వ ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం-ప్లస్ సందర్భంగా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. అమెరికా-భారత్ రక్షణ పారిశ్రామిక సహకార ప్రణాళికలో పేర్కొన్న జెట్ ఇంజన్లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్‌ల సహ ఉత్పత్తి ఏర్పాట్లను ముందుకు తీసుకెళ్లడానికి కొనసాగుతున్న సహకారంలో పురోగతి ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రక్షణ మంత్రి ఈరోజు న్యూజిలాండ్ రక్షణ మంత్రి జుడిత్ కాలిన్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు సహకార ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

**PM GUYANA:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గయానా అత్యున్నత జాతీయ పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఈరోజు ప్రదానం చేశారు. దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞత, ప్రపంచ వేదికపై అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను సమర్థించడం, ప్రపంచ సమాజానికి అసాధారణమైన సేవ అందించినందుకు, భారత్-గయానా సంబంధాలను బలోపేతం చేయడంలో నిబద్ధత ప్రదర్శించినందుకు ఈ అవార్డు అందజేశారు. తనకు ఈ గౌరవాన్ని అందించినందుకు డాక్టర్ ఇర్ఫాన్ అలీకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్రమోదీ ఈ గౌరవాన్ని

భారతదేశ ప్రజలకు, ఇరు దేశాల ప్రజల మధ్య పాతుకుపోయిన చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. భారత్-గయానా మధ్య స్నేహాన్ని మరింతగా పెంపొందించడానికి భారత్ నిరంతర ప్రదర్శించిన నిబద్ధతకు ఈ అధికారిక పర్యటన నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. నైజీరియా, బ్రెజిల్‌లతో సహా తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి గయానా పర్యటనలో ఉన్నారు. ఈ సాయంత్రం జార్జ్ టౌన్‌లోని గయానా పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించనున్నారు.

## SHEKHAWAT YUVA PURASKAR

రేపు కొత్త ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ **2022-2023** సంవత్సరాలకు గాను ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. మొత్తం **82** మంది యువ కళాకారులను ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారంతో సత్కరించనున్నారు. సంగీత నాటక అకాడమీ **2006**లో భారతరత్న ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ పేరిట **40** ఏళ్ల వయస్సు వరకు ఉన్న యువజన సంగీత, నృత్య నాటక కళల సాధకులకు ఈ అవార్డును ఏర్పాటు చేసింది. ఈ అవార్డు లక్ష్యం సంగీతం, నృత్యం, నాటకం, జానపద, గిరిజన కళారూపాలు, దేశంలోని ఇతర అనుబంధ ప్రదర్శన కళారూపాల రంగాలలో యువ కళాకారులను ప్రోత్సహించడంగా ఉంది. అత్యుత్తమ యువ కళాకారులకు ప్రతి సంవత్సరం ఢిల్లీలో, దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక వేడుకలలో ఈ అవార్డును అందజేస్తారు. యువ పురస్కార్‌లో **25** వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువా ప్రదానం చేస్తారు.

**ARMY CHIEF-NEPAL-VISIT**

భారత సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేపాలీ ఆర్మీ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ ఆహ్వానం మేరకు ఐదు రోజుల అధికారిక పర్యటనకై ఖాట్మండుకు చేరుకున్నారు. జనరల్ ద్వివేది భారత సైన్యంలోని సైనిక సతీమణుల సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ సునీతా ద్వివేదితో సహా ఐదుగురు సభ్యుల ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత సైన్యాధ్యక్షుడు, ప్రతినిధులకు నేపాల్ మిలటరీ ఆపరేషన్స్ విభాగం అధిపతి మేజర్ జనరల్ ప్రేమ్ ధోజ్ అధికారి స్వాగతం పలికారు. తుండిఖేల్‌లోని ఆర్మీ పెవిలియన్‌లో జనరల్ ఉపేంద్ర ద్వివేది, పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళులర్పించారు. తరువాత, నేపాల్ ఆర్మీ సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్, తో సమావేశమయ్యారు. భారతదేశం, నేపాల్ మధ్య సైనిక ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచడం గురించి వారు చర్చించారు.

**LOK MANTHAN:**

హైదరాబాద్ హైటెక్ సిటి సమీపంలోని శిల్పకళా వేదికలో లోక్ మంథన్ హస్తకళా ప్రదర్శనను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన దేశ ప్రజల్లో ఆత్మ గౌరవం, సంస్కృతి, నాగరికత, సంగీతం, నృత్యం మొదలైన కళల పట్ల అవగాహన, అభిమానం కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కూడా ఈ కార్యక్రంలో పాల్గొన్నారు. రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్ మంథన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రజ్ఞా ప్రవాహ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా పాల్గొంటారు. కాగా, రెండు రోజుల తెలంగాణ రాష్ట్ర

పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్వాగతం పలికారు. మరి కొద్ది సేపట్లో రాష్ట్రపతి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే కోటి దీపోత్సవంలో పాల్గొంటారు.

**FISHERIES DAY:**

ఈరోజు ప్రపంచ మత్స్య సంపద దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మత్స్య సంపదను పెంపొందించేందుకు అవసరమైన వాతావరణ కల్పన, చేపలు పట్టడం వృత్తిగా జీవనం సాగిస్తున్న వారి స్థితిగతులు మెరుగుపరిచే అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా భారత నీలి విప్లవం, చిన్న తరహా, సుస్థిర మత్స్య సంపద పటిష్టత అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ... చేపల ఉత్పత్తిలో సముద్ర పరమైన సంపద కంటే చిన్న నీటి వనరుల ద్వారా వచ్చే చేపల సంపద గణనీయమైనదని అన్నారు.

**PB-OTT:**

డిజిటల్ వేదికగా ఆరోగ్యకరమైన సమాచారాన్ని ఇవ్వడానికి మాత్రమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు మంచి కార్యక్రమాలు అందించే లక్ష్యంతో కొత్త ఓటిటి వేదికను ప్రారంభించామని ప్రసారభారతి ఛైర్మన్ నవనీత్ కుమార్ సైగల్ తెలిపారు. ప్రసారభారతిలో ఓటిటి వేవ్స్ అనే పేరుతో ప్రారంభించిన ఈ వేదిక ఆవిష్కరణ తర్వాత ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ వేదిక దూరదర్శన్ తాను రూపొందించి భద్రత పరిచిన కార్యక్రమాలను అందిస్తుందని చెప్పారు. వారసత్వం, సాంస్కృతిక సంపదను గురించిన ప్రాంతీయ కార్యక్రమాలను ప్రసారం చేస్తామన్నారు. ప్రసారభారతి సిఈవో గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ...

అత్యధిక సంఖ్యాకులైన వీక్షకులను చేరుకోవడం కోసం ఓటిటి వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు.

## PM - GLOBAL COOPERATIVE CONF

కొత్త ఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 25న ఐసీఏ భౌగోళిక సహకార సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. ఈరోజు కొత్త ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీ మాట్లాడుతూ, తొలిసారిగా భారతదేశంలో భౌగోళిక సహకార సమావేశాన్ని, సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా స్మారక స్టాంపును నరేంద్రమోదీ విడుదల చేస్తారని ఆయన చెప్పారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ఇతివృత్తంగా "సహకారాలు అందరికీ శ్రేయస్సు అని నిర్ణయించారు." అందరికీ సామూహిక, శాంతియుత, సంపన్న భవిష్యత్తును సృష్టించడంలో సహకార సంఘాల పాత్రపై ఈ సదస్సు చర్చిస్తుందని డాక్టర్ భూటాని అన్నారు. భూటాన్ ప్రధానమంత్రి దాషో షెరింగ్ టోబ్గే, ఫిజీ ఉప ప్రధానమంత్రి మనోవా కమికామికా కూడా సదస్సుకు హాజరవుతారని డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీ తెలియజేశారు.

## BJP- CONGRESS

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్డీఏ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై బిజెపి ఈరోజు తీవ్ర విమర్శలు చేసింది. అమెరికాలో ఒక నిర్దిష్ట వ్యాపారవేత్త లంచం ఇచ్చారన్న ఆరోపణపై అభియోగాలు ఎదుర్కొంటున్నారు. కొత్త ఢిల్లీలో పార్టీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మీడియాతో మాట్లాడుతూ, సంబంధిత కంపెనీ తనకు తానుగా రక్షించుకుంటుందనీ, ఈ విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని అన్నారు. ఈ విషయంపై జాయింట్ పార్లమెంటరీ

కమిటీ విచారణకు ఆదేశించాలన్న రాహుల్ గాంధీ చేసిన డిమాండ్‌ను తిరస్కరించారు. భారత మార్కెట్‌ను బలహీనపరిచేందుకు కాంగ్రెస్ నేత ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వ్యాపారవేత్తను కాపాడుతోందని అంతకుముందు, రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.

## CAG-OATH

భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గా కె. సంజయ్ మూర్తి ఈ ఉధయం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత పదవి ప్రమాణం చేయించారు. 2020లో ఈ పదవిలో నియమితులైన గిరీష్ చంద్ర ముర్ము స్థానంలో సంజయ్ మూర్తి బాధ్యతలు చేపట్టారు.